మూడూరు పేటయందు ఇటీవల జరిగిన మహాసభలయందు గావింపబడిన అనేక తీర్మానములలో మూడు మాత్రము పేర్కొన దగియున్నవి. జమీందారీలను నిర్మూలించుట. ఇట్టిసభలగావించినపుడు ఇంతవరకు గావించుచుండిన పద్ధతులకును నేటితీర్మానమునకు ఇంచుక భేదము గన్పడుట శుభచిహ్నము. ప్రభుత్వశాసనముచే జమీందారీలు నిర్మూలనము గావింపబడవలయునని తీర్మానించుటచేత, తామేఅందుకు గడంగమని ధ్వనించుటవీరిపూర్వచరిత్రకు విపరీతమైనను, ఔచిత్యమనస్వీకృతము నగపడలయును. (2) కౌలుదారులకుగాని, స్థానిక సంఘములకుగాని, జమీందారులుగాని. వారియిలాకావారు గాని నిలవ రాదట, ఇంకె జమీందార్ల దర్శ్యము నొచ్చింపరో, శాసనాంగముపైన గలవారుబడి మూలమునో, ఓట్లసంపాదించి, సామాన్యులకు అవకాశము దొసగకుండు భయముండునని యూహింతుము. వారియిలాకావారికిని ఓట్లనొసగ రాదని ప్రత్యేకముగ ప్రయోగము చేయుట యందలి యర్థము ఊహ్యమగుటలేదు జవాబుదారిలేని కొందరు తీర్మానములను వ్రాసియిచ్చినను అనుభవశాలురైనవారు తీర్మానముల నెటుల నంగీకృతము గావించిరో తలప సాధ్యమగుటలేదు. ఇలాకా అనిన రాజబంధువులనియా, రాజసేవకులనియా, రాజాగారిరైతులనియా? మరేదియో ఊహ్యము ప్రాజ్ఞులు టీకవ్రాయుదురుగాక.

ఇకజమీందారుల అవిభాజ్యతనుగూర్చి. ఇదెంతేయును రయితులకు అప్రస్తుతమైనది. కాకున్న నీఅలజడి కారకుల హృదయ ప్రతిబింబమైనం గావలయును. జమీందారులుండిన ఓర్వరానితనమా? దేశమున ధనికులుండరాదనియా? ధరిత్రపర్వము దారిద్ర్యనారాయణ ప్రతిమను ఎన్నటికిని వదలకూడదనియా? జమీందారీ విభాజ్యములై భిన్నత్వములై మనలోవారును కలియవలయుననియా? అటులయినచో నీఆదర్శమును ప్రారంభమున శ్రోత్రియములకు, గ్రామములకుబ్రవేశపెట్టి విజయవంతమయినచో, పెద్దసంస్థానముల కన్వయింపచేయుదము. వెర్రివేదాంతముల తీర్మానించుకొనుటకును, అన్వయింప జేసుకొనుటకు హస్తిమశకాంతరమని ప్రాజ్ఞులెరింగెదరు గాక.

—

విన్నపము

గత వారము దశరా వారమగుట చేత పత్రిక వెలువరించ జాలక పోతిమని పాఠక మహాశయులకు విన్నవించుకొనుచున్నాము.

సం॥ స్వ॥ రై॥

## రాజాగారి తాలూకాలలో అలజడి:

ఇటీవలకొంత కాలమునుండి వెంకటగిరి రాజాగారిగ్రామములలో కొంతఅలజడి జరుగుచున్నది. అనేకచోట్ల రకరకముల సభలుజరుగుచున్నవి, చిత్రవిచిత్రమైన తీర్మానములు జరిగినట్లు పత్రికలలో చదువుచున్నాము: ఒక జమీందారీ రైతుల సంఘము అను సంస్థయందు సట్లు వ్రాసినంతవరకు ఈఅలజడి అంతయు జరుగుచున్నదనట్లు వినబడుచున్నది. మాగ్రామాలలో స్థితిగతులు విచారించుటకు ప్రాముఖ్యంచేపవిధిక్రియలు అగపడుటలేదు. అక్కడక్కడ కొన్నిఇబ్బందులు రయితులకుండు మాటనిజమే. ఇట్టిఇబ్బందులు సర్కారు గ్రామాలలో కూడా కలవు. సర్కారు ప్రదేశముల విషయంలో నెన్నియోప్రదేశములుజలాధారములు లేకుండా, వర్షాధారముపైన నాధారము పైనని లేక పోలేదు. ఎన్నియోగ్రామములకు చెరువులు లేనివికూడా కలవు. సర్కారువారు రిసెటిల్మెంటు అను పేరటరము రేటు ఎక్కించుచుండు విషయము మనకు తెలియనిదికాదు.

ఇక సర్కారు గ్రామములలో సర్కారు శిస్తుచెల్లించుపద్ధతులనే జమీందారీల యందుకూడా ప్రవేశపెట్టవలయునని ఇటీవలఆందోళకులు వాదించుచున్నారు ఒకవేళ వసూలుచేయుకాలము అనుకూలమున మార్చిన మార్చవచ్చును గాని, పద్ధతి మార్చుటచే ఎక్కువ బాధలు కలుగగలవు. సర్కారు కిస్తులను చెల్లించునపుడు రయితుపడు బాధలు దైవమునకే ఎరుక. మరిన్ని 4, 5, సత్సరములుగా రివిన్యూఉద్యోగస్తులు రయితుల పెట్టినట్టిబాధలు వర్ణనాతీతములు. పయిశిస్తుకై తానెంత ఇబ్బందిపడినను రయితు కాలయాపన జేయుటకు సాధ్యముగాదు. నెలాఖరు లోపల ఇల్లో వాకిల్లో తాకట్లు పెట్టియో రూపాయి పైనాగాఅమ్మియో ముందు చెల్లించవలయును. లేదా రయితు ఆస్తిజప్తి గావింపబడును. వేలము చేయబడును. పడరానిపాట్లు పడవలయును. ఆపాలును వసూలు పూర్తిగాగలదనియు, లెక్కలు తీర్మానములు అగుచున్నవనియు, ఉద్యోగులకు పని పూర్తిఅగుననియును మనము దొరతనము వారి పక్షమున నంతసించవలయునేగాని, రయితు పక్షమున యోచించినచో, జమీందారీ పద్ధతియే శ్రేష్టమయినది. ఒకవేళ రయితు సమయమునకు పైకము చెల్లింపలేకున్న నింటనే తమకు రివిన్యూ అధికారుల బాధలుండవు గాని తెనగొడ్డుగోడ తాలూకాకు అ ... మేలాగజరుగునను భయముండదు గదా? ఏ ధరలో సొమ్మును తెగనమ్మి పైకము ముందు చెల్లించవలసినదిగా నిర్బంధము లేదు

గదా. పాతకాలమువలె రయితు శిస్తులు చెల్లించు నవకాశమిచ్చియుండినను రయితు అవకాశమును సద్వినియోగము చేసికొనక నిర్లక్ష్యము చేసినచో నికరవిస్తీర్ణ దావాలు వేసికొనక జమీందారేమి చేయవలయునో రయితే తెలుప వలయును. అచట నచట ఉద్యోగులు దగాలు చేయుచున్నారనుట నిజము. ఈ దగాలు రయితున కనుకూలముగ నుండును గదా. నష్టము జమీందారునకు గాని రయితునకుగాదు. జమీందారుడు తన ఉద్యోగుల శిక్షింప వలెను గాని లాభము బడసిన రయితులే తమకనుకూలురగు ఉద్యోగుల శిక్షింప వలెనని ఆందోళనము చేయుట చిత్రము. నిజమది గాదు. ఆందోళనమే కృత్రిమమనియు స్వార్థపరుల యూహ్యాలమనియు నిలుకడ మీద తేలగలదు. రయితు వకాలమునకు తన్ను చెల్లించకపోయిన ఉద్యోగి ఏమి చేయ గలడు? ఇతర విషయములలో నేమున్నను ద్రవ్యవిషయమున నీకాలమున తెలివి తక్కువ వారుండురనుట కల్ల. ఈ విషయమున సర్కారు గారి రయితేయైనను జమీను రయితయినను నొక్కటియే. సర్కారు రయితు మధ్యస్థులతో తన సొమ్మునొసగి బాగుపడుచు నాదన్న ప్రాయమైనపుడు జమీను రయితు సౌకర్యములు కలిగియు ఒసిపిలు తక్కువ యన్యాయము నేల చెల్లించక న్యాయస్థానములను స్వల్ప మొత్తముల కెక్కించ వలయునో. మధ్యవర్తియేయనదగు జమీందారునకును రయితునకును ఉండుట చేతనే యీ చిక్కు యేర్పడినది. ఊంచు రెండు మూడు వాక్యములయినను పరిపూర్ణముగ లేక జమీను ప్రభుత్వము బాగుకేయనుట నెగ్గితినము. సర్కారు వారు మన ప్రభువుల పరిపాలనము చేత గాదని నిరూపించుటకు వచ్చు అనేక పన్నాగములలో నీ ద్వంద్వ ప్రభుత్వ విధానము ముఖ్యమైనది. భారతీయుల చేతనే భారత ప్రభువుల చే పరిపాలనమిప్పించుచు వెంటనే తమ పాలనము మంచిదనియు అటువంటిదే మనకు వాంఛనీయమని మన నాయకుల చేతనే పలికించుటకును శక్తి వగైరాలు వచ్చిన చక్కటి పన్నాగమనవలయును. కాంగ్రెసు వారును దేశ సేవకులును యీ రాజనీతిని గ్రహింపక మన నెత్తికి మనమే దంచు నెక్కుట విచారకరము. జమీందారులకు సర్కారు ఉద్యోగులవలె పాక నౌకరి ధర్మము పూర్తిగనుకొనను. సర్కారు నౌకరికి తన కాన నమునను ఒలో నుంచుకొనవలయును. భాగ్యవంతులతో వరని కవసరము లేదు, జమీందారుడో అట్లుగాక తన ప్రజల మీద అనురాగము ప్రేమ వాత్సల్యత కల వాడగుట చేత ప్రజల కష్ట సుఖముల నెరిగి చల్లగా వసూలు చేసుకొనుటకు గడంగును, ఈరహస్యము గుంగని స్వార్థపరులు జమీందారులు బలహీనులని యూ వాని పరిపాలనమున కరకు తనము లేదనియు పరిపాలనమున కసమర్థుడనియు కల్పనలు కానటుగా మనమును చంచలరు చేయుట దౌర్భాగ్య మనవలయును. సర్కారు పసూలు వద్ధతి జమీనులయందు ప్రవేశ పెట్టవలయునని కోరువారు జమీందారునకు లాభము చేయునే కాని రయితునకు మాత్రము క్రొత్త బాధలు కొని తెచ్చి పెట్టిన వారగుదురు. జమీందారుడు మాత్రమీ పద్ధతి కెదురాడడు. వెంటనే తన పాలనమున వసూలు అధికారముల ధ్వనిపడిన మరు క్షణమే కోర్టుల బాధ తొలగ గలదు. కోర్టుల బాధలతో మూడు భాగములు ఉద్యోగులలోని నలువు మచ్చ మాసిపోగలదు. అధికార చక్రము నిరాఘాటముగా సాగి పోగలదు. ప్రజలను ప్రభువులకును సంఘర్షణ యుండదు. ప్రజల ధర్మము ప్రజలును ప్రభుల ధర్మము ప్రభువులును నిర్వహించిన మరీ మేల్పును. జమీందారుడు తన ధర్మము నిర్వహించునపుడు ప్రజలు జమీందారునకు ఒత్తిడి కలుగ కేయుటయు, రయితు బాధ పడునపుడు జమీందారునిచే నిరంకుశత్వము చలాయింపు జేయించుటయు పర రాజుల పాలనా విశేషము, అంతర్యము నెరుగని స్వలాభ పేక్షితులగు కొందరు ప్రాక్ దృక్కులు నవనాగ పరహస్తగతమైనాక మూతయు నొల్లక కనినమున దుశ్శులకు కాలికి కట్టుగట్టుట మన దౌర్భాగ్య విశేషమనవలయును. ఈశ్వరుని సంకల్పమే అజ్ఞాన తిమిరమును భేదించి విజ్ఞాన భాస్కర కిరణ ప్రసార మూలమున లోక కల్యాణమును గావించును గాక.

—

ఇంగ్లాండు దేశమున ఎన్నికలు జరిగినవి. ఆంగ్లేయుల చిత్తవృత్తి ఇంకొక సారి లోకమునకు విదితమైనది. ఆంగ్లేయులు ఆదర్శములకుగా పనులకు వారుగాని యు జవాబుదారీ గల గొప్ప సామ్రాజ్యము నేలజాలు నేతలనియూనొప్పవ్వష్టమయినది. దేశమునకు సాధు.....రా మంచుపుడు అంతరంగిక విభేదముల నవలనుంచి ఆత్మవంచన గాక సామ్రాజ్యాభ్యుదయముకొరకును స్వల్పభేదములను పాటించకనిజ తత్త్వము నింకొక సారి వెలిబుచ్చిరి, భారతీయులకునుమంచి అగనున చక్కని గుణపాఠమునేర్పిరి తాము పక్షము వారయినను ఆత్మత్యాగమును జేసుకొన జాలరనియును విధిలేకున్న నేపక్షమువారయినను అడ్డు తగుల బోరనియును విశదము చేసిరి. కొందరు కుబిలుకేగిన మహనీయులు స్వార్థము నించుక మరచి దేశాభ్యుదయమును గమనింతురు గాక.

# వెంకటగిరి జమీందారీలు.

(గద్దె రంగయ్య నాయుడుగారు.)

ఇటీవల నూజివీడుపేటలో నొక జమీందారీ రయితు మహాసభ జరుపబడినది. శ్రీ గద్దె రంగయ్య నాయుడు గారధ్యక్షులు. నాయుడుగారు భూస్వామ్యములకంటె దీర్ఘోపన్యాసము చేసిరి. గాని కొన్ని చోట్ల తమ వాదములకు సరియగు తీర్మానములకు రావలెను పొరపాటుచేసినారు.

జమీందారీలన్నింటిని విశదముగ విమర్శించి గవర్నమెంటుకు గుర్తుచేసిరి. లంకెలలోని విషయమును మాట్లాడుచు ఇతర జమీందారీ ఉద్యోగులకు తులనాడినట్లే, మేజిస్ట్రేటులనుకూడా తూలనాడిరి. సమగ్రముగ కొన్ని కేసులలో లభ్యపడిన మీద బహిరంగ పరచరయితో న్యాయము న్యాయము చేయు న్యాయమూర్తులే గనుపడరట, కట్టా! స్వప్రవృత్తి ఎంత దూరము పోయినది. "మరిన్ని కేసుల కొరకు దమనము చేయబడిన ఒక్కొక్కను మొదలంట అపహరించి తప్పుడు లెక్కలు వ్రాసి రాయిసేయుదురన్నను కోరిక యనుగ్రహింపక పోతున్నారు". ఇట్టి అపవాదములను అధ్యక్ష పీఠమునుండి శంఖము పూరింప గలిగినారు, అట్టి కేసులను వెంటనే బహిరంగపరచి, పై అధికారులకు తెలిపియుండిరా! అధికారులు చెవిచెవిన పెట్టిరా! ఇట్టి అపనిందలు కపోలకల్పితములని ఊహింపబడును గాక, శేషన్న గారు నిరూపింతురుగాక.

మరియు జమీందారులకు శాసన సభలయందును స్థానిక సంఘములయందును ప్రజా ప్రాతినిధ్యముండరాదట! వారెప్పుడును నిరంకుశులుగను ప్రజాద్వేషులుగను, ప్రజల కష్టములకు ఏ విధముగ తోడ్పడుదురో, అది ఏమిటో, కనపడవలెనని మా నాయుడుగారి తలంపు. ఉదారాశయులకు ఏకారణమునవైన జమీందారులను, శాసనసభలనుండియు, పోలీసు స్టేషనులనుండియు, అంతఃపురములనుండియు వెడలిరి, ప్రజా సేవకు ఏదైన అవకాశము నొసగవలయునని కోరుచుండగా, మా నాయుడుగారికి వీరిని బహిష్కరించి, ఏ ఘోరమును వలెనో, గబ్బిలముల రీతినో చూడవలెనని కోర్కె, ఏలనో ఇంతటి అన్యద్వేషము.

వెంకటగిరి జమీందారీ.

వెంకటగిరి జమీందారీని గూర్చి ఇంచుక ముచ్చటించిరి. గాలి మాటలకు అంతముండదుగాని ఒక సంస్థనుగాని, వ్యక్తినిగాని మాటాడునప్పుడు కడు జాగ్రత్తగ మెలగవలయును. లేని పోని బాధ్యతలేని ఒప్పందాలు గాలింప సాధ్యముగాదు, మా జిల్లా జమీందారీ పంథమువారి ప్రజారాజ్యమునకును శ్రీ నాయుడుగారి ప్రసంగములకు ఎంతో వ్యత్యాసము గలదు, ఇటీవల వరకు శ్రీ వెలుగోటివారి పరిపాలనము శ్లాఘా పాత్రముగనే యుండినదని నాయుడుగారంగీకరించిరి. ఒక దశమవత్సరములలో శతాబ్దములనుండి పేరుగాంచిన జమీందారీ ఎట్లు చెడినదో విమర్శకులే తెల్పుదురుగాక. (అమగం గ్రామములు శ్రీ రాజాగారి స్వాధీనమునందు ఉండినవియు, పిదూరు భూములు శ్రీ వెంకటాద్రి నాయుడుగారి అధిపత్యమునుండి తొలగిన నాటి నుండి చెడినవి కాబోలు.) నాయుడుగారు జమీందారీ ఉద్యోగుల దుండగములను గూర్చి నిరసించిరి. ఉద్యోగుల నవరించుకొన చేతగాక, జమీందారీని దూషించుట ఇంగితజ్ఞులు గిలుబడరు. తీవ్రముగ ప్రజాపాలన విమర్శనము ఈ జమీందారీ వివరముల గానరామియే ప్రతినిధుల ఆందోళనము నిరాధారమనుటకు ముఖ్యకారణము:

నాయుడుగారు మాత్రము ఎక్కువ పరిష్కారము కలిగిన వారిని వారికి జమీందారుల ఏవిధానైన గల భావములు తెలుపగలవు. జమీందారీలు నిర్మూలింప వలయునని గాలింపబడు అందరోకమానకు వీరు అగత్యంబవలె అడ్డు తగిలినారు. జమీనులు నిర్మూలింపబడుట సాధ్యముగాదనిఅని ఒప్పుకొనిరి. మీరు మిక్కిలి రంగనాయకులు, విశ్వనాథ దాసుగార్ల వాదములు విత్రుడనాగయు లక్షరి, కానాహిణితో ఏడవు కార్య కూరుల తీర్మానమునకు చేరిన వాడన్ని రాయు నటివిన పదములు నిరంతరము స్మరణీయములు.

---

కొరడా దెబ్బ.

ఒకానొకరోజు ఒకమహారాజు తన ఆస్థానంలో కొలువుతీరి ఉండినాడు. ఒకడు చేత కత్తి, నెత్తిన తురాయిపాగా, కనులకు అద్దములు, బుర్రి మీసములు, వల్లెవాట్లు, నిలువు టంగీలు పాదములకు చడావులు వేసి, హట్టహాసంగా, వెనుక నొక పరిచారకుడు మంత్రియయి సకల సలహాల సమయాని కీడుచు జోహారువు లొసంగ, రాజమందిరంబు బ్రవేశించెను. రాజు ఆశ్చర్య చిత్తుడయి చూచుచుండ, నావింత వ్యక్తి భయంకరముగనిట్లు పలుకసాగెను. "రాజ్యము నాది. రాజును నేను, ఇంత కాలము తానుసించాను. వెంటనే విడిచి పొమ్మ" అని గద్దించెను. రాజు ఏమియు తోచక విన్నకుండెను. వ్యక్తి మంత్రివంక జూచి, ఏల తామసించెదవు. తోడు తీకొనరా. సింహాసనమును వదలమనిపీనినికొట్టుము కొట్టుము అనసాగెను. అందుకును రాజు ఊరకుండెను. తనకు పరివారమున్నట్లు నటించుచు మంత్రులారా, సైన్యాధిపతులారా, సామంతులారా! సయినికులారా! శత్రువుల దూయండి, బాకులు తీయండి, కేకలు వేయండి, అని అట్టహాసం చేసినాడు. మహారాజుకు కోపంవచ్చినది. ప్రక్కన నుండిన కమిచీదీసి నాలుగు అంటించాడు. వ్యక్తి బయట వచ్చాడు మహాప్రభో, కొట్టవద్దు! పగటివేషగాణ్ణి అన్నాడు. రాజు మెచ్చుకొని బహుమానం ఇచ్చి పంపివేశాడు.

---

నూజివీడు పేటలో ఇటీవల జరిగిన జమీందారీ రయితు మహాసభలో, జమీందారీ రయితు మధ్య, ప్రభుత్వము మధ్యనున్న జమీందారులు, మొదలగు మధ్యవర్తులను ప్రభుత్వ శాసనముచే నిర్మూలింప చేయుటకు కృషి సలుపుటయు, జమీందారులుగాని, వారి యిలాకా వారుగాని శాసన సభలకుగాని, స్థానిక సంఘములకుగాని, పోటీ చేయరాదనియు, చేసిన వారికి వోట్ల నొసగరాదనియు, ప్రస్తుతము అమలులోనుండు జమీందారీ ఎస్టేట్ల అవిభాజ్యపు చట్టము రయితు క్షేమమునకు భంగకరముగాన రద్దుచేయవలయుననియును తీర్మానించిరి.

# విశ్రాంతిభవనము, నెల్లూరు.

## బైటివారల కిచట గల సౌకర్యము మరెచటను లభ్యపడదు.

విస్తృత ఆర్థిక పరిస్థితులనుబట్టి మా భవనములో భోజన ఛార్జీలు తగ్గించవలయునని మా మిత్రులు సలహా నొసంగుటచే నష్టకష్టములకు వెనుదీయక తగ్గించడమైనది.

కల్తీలేని నెల్లూరు బియ్యముతో మామూలుగా నొసంగు అన్ని పదార్థములతోటి పూట 1.కి భోజనం 0.4.0 మాత్రము.

మా భవనములో యేర్పాట్లన్నియు ఆరోగ్యముగను, పరిశుభ్రముగను రుచికరముగను వుండియు సామాన్యులకు సయితము రా నవకాశము గలుగునట్లు యేర్పాట్లు చేసియున్నాము. ఆంధ్రులు తప్పక మాకు ప్రోత్సాహముచేయ ప్రార్థన.

| | |
|---|---|
| పూట 1.కి భోజనము | 0—4—0. |
| నెల 1.కి భోజనము | 10—0—0. |
| స్పెషల్ భోజనము పూట 1.కి | 0—6—0. |
| మేలురకం కాఫీ కప్ 1.కి | 0—1—0. |

గదులు, స్నానములు, టిఫిన్‌లు, వగయిరాలకు ప్రత్యేకచార్జీ.

డి. శేషారెడ్డి, ప్రొప్రయిటరు.

# ఆయుర్వేదఫార్మసీ,

## గాంధిచౌక్, నెల్లూరు.

మహాశయులారా!

భారత దేశమున దేవసమానులగు మహర్షులు ప్రజాసంరక్షణార్థమై మహత్తపము కృషిసల్పి ఉత్తమములగు ఆయుర్వేద ఔషధ శాస్త్రములను నిర్మించియున్నారు. అట్టి ఉత్తమమగు గ్రంథములు అనేకములుండగా అనేకులు నవయుగ వైద్యులు అట్టి శాస్త్ర పరిశోధన, శాస్త్ర ఆచరణ, ఆలస్యమనియు, ఆదాయములేదనియు, కృత్రిమ కల్పితశాస్త్రములలోనుండు పటాలను తాత్కాలికముగా తయారుచేసి ప్రజలను మోసపుచ్చుటయేగాక, ఆయుర్వేద ఔషధ ప్రభావములకును, తత్సంబంధమైన వైద్య గ్రంథములకును తీరని కళంకము నాపాదించుటంబట్టి ఆయుర్వేద ఔషధములు శాస్త్రయుక్తముగా తయారుచేసి, అనుభవయుక్తముగా నొసంగిన యెడల సమస్త కఠిన వ్యాధులును నిర్మూలము చేయుటకు ఆయుర్వేద ఔషధములకు శక్తిగలదని, తెలుపుటకుగాను ఈ ఫార్మసీని మా సింహపురమున నెలకొల్పినాము. ఇచ్చట తయారుచేయబడు ముఖ్యమగు ఔషధములను కొన్నింటినైనను వుపయోగించి వానియొక్క ఫలమును అనుభవింప ప్రార్థన.

ఇచ్చట తైల చేముదులు. లేహ్యములు, చూర్ణములు, భస్మములు, మాత్రలు, వత్తులు, అరిష్టములు, ఆసవములు, రసాయనములు, పంట ఔషధములు, తయారు చేయబడుచున్నవి. కల్తీ ఔషధములను వుపయోగించి లేని కష్టములను తెచ్చుకొనక, మాచే తయారుచేయబడు ఔషధములనే వుపయోగించుడు.

ఆయుర్వేద ఫార్మసీ,
గాంధిచౌక్, నెల్లూరు.

దేవిరెడ్డి శేషారెడ్డి,
ప్రొప్రయిటర్.

Editedand Published by D. Sesha Reddy and Printed at the Simhapuri Press, Nellore.